# కర్నూలు | నంద్యాల వార్త

10 ఫిబ్రవరి 2026 మంగళవారం పేజీలు 4


## పనుల్లో పురోగతి చూపాలి

**: సీఎం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం శాఖల అధికారులతో సమీక్ష**



**కర్నూలు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఖచ్చితంగా పురోగతి కనపర్చాలని జిల్లా కలెక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చిలో జరిగే కలెక్టర్ల సమావేశం నాటికి అన్ని విభాగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపించాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు బాగున్నాయని పేర్కొంటూ, జాబ్ మేళాల ద్వారా కనీసం 7,000 నుండి 8,000 మందికి ఉపాధి కల్పించేలా లక్ష్యాలు నిర్దేశించుకోవాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా సమస్యల పరిష్కారంలో పూర్తి స్థాయి పురోగతి సాధించాలని ఆదేశించారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్లు, తాగునీరు వంటి సదుపాయాల కోసం ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు 0-6 ఏళ్ల పిల్లలకు అందించే సేవల్లో ప్రజల సానుకూల స్పందన పెరగాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. గతంలో మాస్ డ్రైవ్ ద్వారా 85 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు పేర్కొంటూ, ఇదే ఉత్సాహంతో బాల్య వివాహాలు పూర్తిగా నిరోధించాలని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పీ 4, బయోమెట్రిక్ అప్డేషన్, ఈకెవైసీ తదితర పారామీటర్లలో వెనుకబడి ఉన్న విభాగాలు వేగంగా పురోగతి సాధించాలని జిల్లా పరిషత్ సీఈఓకు ఆదేశించారు. తాగునీటి సరఫరాలో లీకేజీలు, మరమ్మతులు, బీఎస్ ఆర్ నిధుల వినియోగంపై దృష్టి సారించాలని సూచిస్తూ, నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హౌసింగ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీలో జిల్లా ర్యాంకింగ్ మెరుగుపరచాలని సూచించారు. వరి సాగును తగ్గించి ఉద్యానవన పంటలు, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భృంగి వాహనంపై..శ్రీస్వామిఅమ్మవార్లు..!

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి09,ప్రభాతవార్త :**
మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవరోజన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.

**భృంగివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**
ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహన సేవలలో భాగంగా సోమవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగివాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. తదుపరి ఆలయ రాజగోపురం నుండి వెలుపలకు తొడుకోని వచ్చి గంగధర మండపం నుండి ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భృంగివాహనంపై దర్శనమివ్వడంతో భక్తులు కన్నులారా వీక్షించి పునితులైయ్యారు. గ్రామోత్సవంలో శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్ నాయుడు, ఈవో యం.శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, భక్తులు పాల్గోన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ము కొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ ధేష్, కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో పాల్గోన్నారు.











## దగా పడుతున్న.. మందు బాబులు..!



**ప్రపంచవ్యాప్తంగా మద్యం రకరకాల పండ్లు గింజలు, చెరుకుతో తయారుచేసి రెండు నుంచి 20 ఏళ్లు మాగ పెట్టి చేస్తారు మన రాష్ట్రాల్లో అవేమీ ఉండవు విస్కీ బ్రాండీ రమ్ జిన్ వంటి అన్ని మధ్యాలలో ఉండేది ఒకటే రెక్టిఫైడ్ స్పిరిట్ దాన్నే ఈఎన్ఎ అంటే ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ అంటారు దీన్ని తయారు చేయగానే బాటిళ్లలో నింపి జనాలకు అమ్మేస్తారు. ఈ ఈఎన్ఎ తయారీ ఫ్యాక్టరీలు ఆంధ్రాలో 10, 12 తెలంగాణలో 7,8 ఉన్నాయి. ఇవి చాలా వరకు మన రాజకీయ నాయకుల చెప్పు చేతల్లో ఉంటాయి. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా కొన్ని కంపెనీలు పాలక పక్షాల చేతుల్లోకి వెళుతుంటాయి. ఈ కంపెనీలు చెరుకు వ్యర్థం తడిసిన బియ్యం నూకలు నాశిరకం మొక్కజొన్నతో ఈఎన్ఎ తయారుచేస్తాయి. చెరకు వ్యర్థంతో చేసిన లీటర్ దాదాపు 60 రూపాయలు ఉంటే బియ్యంతో చేసింది 65 మొక్కజొన్నలతో చేసింది 70 రూపాయలు ఉంటుంది ఈ 60 70 రూపాయల లీటరు ఈఎన్ఎతో మూడు ఫుల్ బాటిల్ల మధ్య తయారు చేస్తారు రుచి వాసన కోసం కెమికల్స్ కలుపుతారు సగం నీళ్లు కలుపుతారు కొంచెం ఖరీదైన మద్యం అయితే ఐదు పది శాతం వరకు దిగుమతి చేసుకున్న స్కాచ్ కలుపుతారు అంతే మీ విస్కీ బ్రాండీ రమ్ రెడీ !.**

**కర్నూలు ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి :**

**తయారీ ఖర్చు గోరంత రేటు కొండంత..:** మద్యం వ్యసనం ధర ఎంతవున్న మనుషులు తెగించి తాగుతారు ఈ బలహీనతను ఆసరా చేసుకుని ప్రభుత్వం మద్యం మీద ఏగబడి పన్నులు వేసి దోచుకుంటుంది ఈ దోపిడీ స్థాయి చూస్తే మీకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే తెలంగాణలో 880 ఫుల్ బాటిల్ రాయల్ స్టాగ్ విస్కీ తయారీ ఖర్చు ఎంతో తెలుసా 135 రూపాయలు.

**దోపిడీ పర్వం** :135 రూపాయలు చెల్లించి ఫుల్ బాటిల్ రాయల్ స్టాగ్ విస్కీని ప్రభుత్వం కంపనీ నుంచి కొంటుంది ఇక ఇక్కడ నుంచి దోపిడీ పర్వం మొదలు ఆఫీసియల్ ఎక్సైజ్ డ్యూటీ 58 రూ స్పెషల్ ఎక్సైజ్ 42 రూ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ 156 రూ కలిపితే ల్యాండెడ్ కాస్ట్ 391 రూపాయలు ప్రభుత్వం తీసుకున్న మార్జిన్ 40 రూపాయలు వెరసి రిటైల్ ధర 431 చేరుతుంది. 431 చేరిన ధర మీద మరో 70 వ్యాట్ అంటే 301 రూ దీంతో 135 రూపాయల రాయల్ స్టాగ్ ధర 732 రూపాయలకు చేరింది. దీనికి రిటైల్ వైన్ షాప్ మార్జి 20 అంటే మరో 146 అమ్మో వైన్ షాప్ దోపిడీ అని గుండెలు బాదుకోకండి వైన్ షాప్ యజమానులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రెండేళ్ల లైసెన్స్ పీజే దాదాపు కోటిన్న రూపాయలు ఉంటుంది. లాటరీలో వైన్ షాప్ గెలవాలంటే 50 నుంచి 100 అప్లికేషన్ వేస్తా ఒక్కో అప్లికేషన్ ఖర్చు 3 లక్షలు నాన్ రీఫండ్ అంటే కేవలం వైన్ షాప్ లాటరీలో పాల్గొనడానికి కోటి నుంచి రెండు కోట్ల ఖర్చు లాటరీ గెలిచిన తర్వాత ఇంకొక కోర్టున్నర కట్టాలి ప్రభుత్వం కేవలం వైన్ షాప్ అప్లికేషన్ మీదే 2500 కోట్లు సంపాదించింది మద్యం అధికంగా ఆమె షాపుల మీద మళ్ళీ పది శాతం టర్నోవర్ టాక్స్ ఉంటుంది ఎనభై రూపాయల రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ మీద వైన్ షాప్ యజమానికి అన్ని ఖర్చులు పోను 30 40 రూపాయలు మిగిలితే మహాభాగ్యం అట్లాగే రాయల్ స్టాగ్ తయారు చేసిన కంపెనీకి 20 30 రూపాయలు మిగిలితే గొప్ప మరి మన ప్రభుత్వాలకు ఎంత మిగిలింది దాదాపు 700 రూపాయలు తెలుగు రాష్ట్రాలలో అటు ఇటుగా కోటిన్నర మంది మద్యం సేవిస్తారు ఒక్కొక్కరు మధ్య మీద సగటున సంవత్సరానికి 40000 ఖర్చు చేస్తున్నారు తాగే ప్రతి వ్యక్తి నుంచి ప్రభుత్వం సగటున 30,000 రూపాయలు పన్ను సంపాదిస్తుంది రెండు రాష్ట ప్రభుత్వాల మద్యం...

• వివరాలు 2లో



## బిజినెస్‌పై వర్చువల్ విధానంలో విడియోకాన్ఫరెన్స్



**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై వర్చువల్ విధానంలో రాష్ట్ర సచివాలయం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అన్నిశాఖల అధికారులు వర్చువల్ విధాన విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిఎస్టీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై సిఎం సమీక్షించనున్నారు. 2026-27 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యచరణపై దిశానిర్దేశం ముఖ్యమంత్రి చేయనున్నారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు తదితర వాటిపై సిఎం సమీక్ష ఉన్నట్లు పేర్కొన్నారు.

## రీ సర్వేలో ఈ తప్పులేంటి....

**- రీ సర్వే డీటీ ముకుందరావు, గ్రామ సర్వేయర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్‌కలెక్టర్**
**- రీ సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని ఆదేశం**



**హొళగుంద, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;**
రీ సర్వేలో ఈ తప్పులేంటని రీ సర్వే డీటీ ముకుందరావు, గ్రామ సర్వేయర్‌పై ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని పెద్దగొనేహాల్‌లో జరిగిన రీ సర్వేపై ఆయన సమీక్షించారు. రికార్డులను తనిఖీ చేశారు. సర్వేలను ప్రశ్నిస్తూ గతంలో రీ సర్వే ఎలా చేశారని, తప్పులు ఎలా జరిగాయంటూ అధికారులను నిలదీశారు. మార్చి లోపల తప్పులను సరి చేసి రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను ఇవ్వాలని తహసీల్దార్ నిజాముద్దీన్‌ను ఆదేశించారు. రీ సర్వేలో తప్పులు దొర్లకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐ మహేష్, రీ సర్వే డీటీ ముకుందరావు, సిబ్బంది ఉన్నారు.

## చిన్నారుల అదుర్స్‌కు స్పంధించిన సి.ఐ.



**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**
ఎం స్టార్ మీడియా వారి ఆధ్వర్యంలో డాడీ హెల్మెట్ తెలుగు షార్ట్ ఫిలిం ను సోమవారం పోలీసు స్టేషన్‌లో పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అందులో (విద్యార్థులు) చిన్నారులు డాడీ హెల్మట్ ధరించండి అంటూ తమ నటన ద్వారా అందరిని ఆలోచింప చేసేలా వారు నటించిన తీరుకు, చక్కటి మెసేజ్ ఇచ్చేలా కృషి చేసిన వారిని సి.ఐ. అభినంధించారు. ఇలాంటి సందేశం ఇచ్చే ఫిలిం లు సమాజానికి ఎంతో అవసరమన్నారు. అంతే కాక ఫిలింలో నటించిన ప్రతి ఒక్కరికి, ఎం స్టార్ డాన్స్ అకాడమీ వారికి టీషర్ట్స్ మరియు షూస్ ను అందజేశారు.

## శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో..
# శివస్వాముల.. ఆందోళనలు..!

**: సదుపాయాల కల్పనలో అధికారులు విపలమంటున్న శివస్వాములు**
**: ఆలయ ప్రదాన రాజగోపురం వద్ద శివస్వాములు దర్న..!**
**: క్యూలైన్ల కంచేను పెరికివేసిన శివస్వాములు**
**: ఈఓ డౌన్‌డౌన్ అంటూ నిరసన**





**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి09,ప్రభాతవార్త**
శివ...శివా శ్రీశైల మల్లన్న నీ దర్శనభాగ్యం కొరకు తరలివచ్చిన శివస్వాముల ఆర్తనాధాలు మిన్నంటాయి. సదుపాయాల కల్పనలో అధికారులు విపలమంటు ఆంధోళనకు దిగారు. మల్లన్న దర్శనభాగ్యం కొరకు గంటల తరబడి వేచిఉన్న తమను పట్టించుకున్న నాధుడే లేడని అక్రోశం కట్టలు తెంచుకోని క్యూలైన్ల కంచేను సైతం పెరికి తమ గోడు వినుస్వామి అంటూ ఆలయ ప్రధాన రాజగోపురం ముందు దర్నకు దిగారు. ఈఓ డౌన్ డౌన్ అంటూ నిరసన జ్వాలా ఊపందుకుంది. దర్శనం కొరకు ఎన్నోగంటల తరబడి క్యూలైన్ల వేచి ఉన్న కనీస సదుపాయాలు మంచినీళ్లు కూడా ఇచ్చే దిక్కులేరని ఆరోపించారు. అధికారులు లోలోపల వివిపిల సేవలో తరిస్తూ శివస్వాములును అవస్థలు పెడుతున్నారని అగ్రహించారు. శ్రీశైలక్షేత్రంలో రెండవ రోజున మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో చోటు చేసుకున్న పరిస్థితి. శ్రీశైలం మల్లన్నక్షేత్రానికి పెద్ద సంఖ్యాలో భక్తులు కాలినడకన, వాహనాలల్లో తరలివస్తున్నారు. భక్తుల సౌకర్యాల కల్పనపై పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం ముగింపు వరకు ఎవరికి కూడా స్పర్శ దర్శనాలు నిర్వహించ బడవని దేవస్థానం ప్రకటించారు. అచరణలో అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. క్యూలైన్లన్ని పకడ్బందిగా ఏర్పాట్లు చేసామన్నా ఇంజనీరింగు ఆధికారులు శివస్వాములు కంచే పెరికివేసారంటే ఎంత పకడ్బందిగా ఉందో తెలిసిపోతుంది. బ్రహ్మోత్సవాల నిర్వహాణకు ఓప్రత్యేక అధికారిని కూడా ఏర్పాటు చేసారు. ఉచిత దర్శనం క్యూలైన్లలో మండుటేండలో భక్తుల అవస్థలు అన్నిఇన్ని కావు. భక్తుల ఏర్పాట్ల అవస్థలపై ప్రత్యేక అధికారి దృష్టి సారించిదేక్కడ. క్షేత్రంలో కాని, క్యూలైన్ల వద్ద కాని బందోబస్తు జాడ కానరాకపోవడం బాదకరం. మహ శివరాత్రి రెండవరోజున శ్రీశైలం చేరుకున్న భక్తులకు అవస్థలు తప్పక భక్తులు గేట్లు ఎక్కి, గోడలు దూకడం జరిగింది.

## నల్లమల్ల ఘాట్ రోడ్లపై..
# వాహనాలు అదుపుతప్పితే కైలాసమే..!?

**: ముందస్తు జాగ్రత్తలతో అధికార యంత్రాంగం అప్రమత్తం**
**: ఒక్కసారి ట్రాఫిక్ జామ్ అయితే గంటల తరబడి వేచి ఉండవలసిందే**



**ఆత్మకూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**
కైలాసం కొండపై వెలసిన శ్రీగిరి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం మహ శివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు రాష్ట్రంలో నలుమూలల నుండి భక్తాదులు వేల సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే నల్లమల్ల ఘాట్ రోడ్ లో ప్రాణాంతకమైన మలుపులతో అతివేగంగా వాహనాలు అదుపుతప్పితే కైలాసమే తప్ప మరేం చేసేది ఉండదు. వేల సంఖ్యలో తరలిపోతున్న వాహనాలను దుష్టలో పెట్టుకొని అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. ఘాట్ రోడ్లో ఆత్మకూరు నుండి శ్రీశైలం వరకు నల్లమల అడవులలో ప్రాణాంతకమైన మలుపులు ఎన్నో ఉన్నాయి. అతివేగమే ప్రాణాలకు ప్రమాదమా లేక వాహనదారుల నిర్లక్ష్యమే కారణమా అనే పలు విషయాలపై ప్రత్యేక కథనం. దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దివ్య క్షేత్రం శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయం ఈ ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఇతర రాష్ట్రాల నుండి ఎంతోమంది శివ భక్తులు వాహనాలు పాదయాత్రికులుగా ఎంతోమంది తరలి వెళ్తున్నారు ఒక్కసారి నల్లమల్ల ఘాట్ రోడ్లో ట్రాఫిక్ జామ్ అయితే గంటల తరబడి ఘాట్ రోడ్ లోనే వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొంటుంది. ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, మహానందితో పాటు ఎన్నో పుణ్యక్షేత్రాలు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన సందర్భంగా వేల సంఖ్యలో భక్తాదులు తరలి వెళ్తున్నారు. రాకపోకలు ప్రయాణంలో వాహనదారులు అప్రమత్తంగా తమ గమ్యస్థానాలను చేరుకునే విధంగా వాహనాలను నెమ్మదిగా తీసుకొని వెళ్లవలసినది ఉంటుంది. అయితే భారీ వాహనాలు వాహనాలు వెళ్లడంతో ట్రాఫిక్ జామ్ లేకుండా నల్లమల్ల ఘాట్రోడ్లో ముందస్తు జాగ్రత్తలతో అధికారులు ఇదివరకే అప్రమత్తమయ్యారు. భారీ వాహనాలను నిషేధించే విధంగా దారి మళ్లింపు చర్యలు చేపట్టారు. ఈనెల 18వ తేదీ వరకు నల్లమల్ల ఘాట్ రోడ్లో ప్రాణాంతకమైన మలుపులతో అప్రమత్తంగా ఉండి రోడ్డు భద్రత సూత్రాలను పాటిస్తూ తమ వాహనాలను అతివేగంగా తీసుకెళ్లకుండా నెమ్మదిగా వాహనాలను తీసుకొని వెళ్లే విధంగా వాహనదారులు ముందుచూపు చర్యలతో భక్తులను ప్రయాణికులను కాపాడే బాధ్యత వాహనదారుల పైనే ఆధారపడి ఉంది. ప్రాణాంతకమైన మలుపులతో ఘాట్ రోడ్లో ఆదమరిస్తే కైలాసమే..!?

## బిసి గురుకులాల నిర్మాణానికి వెయ్యి కోట్లు కేటాయించాలి : కేసన శంకరరావు



**కర్నూలు సీటీఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**
విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం, బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికై సకల సదుపాయాలతో బీసీ గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రతి ఏటా రూ:1000 కోట్లు బడ్జెట్ లో కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 10 బీసీ గురుకులాల ఏర్పాటుకు ఒక్కో గురుకులం నిర్మాణానికి రూ: 45 కోట్ల చొప్పున 202627 ఆర్థిక సంవత్సరానికి 3000 సీట్లను అందుబాటులోనికి తెచ్చేలా ప్రతిపాదనలను ప్రభుత్వానికి బీసీ సంక్షేమ శాఖ అధికారులు పంపడం సంతోషదాయకమన్నారు. కానీ ప్రభుత్వం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ఒక్కొక్కటి చొప్పున గురుకులాలు ఏర్పాటు చేయాలన్న విధాన నిర్ణయాన్ని అమలు జరపడానికి నేటి అధికారుల ప్రతిపాదనలు నత్త నడకన సాగించేలా ఉన్నాయన్నారు. ఇప్పటికే నడుస్తున్న 86 నియోజకవర్గాలలోని గురుకులాలలో చాలా వరకు ప్రభుత్వ భవనాలు లేవన్నారు...

• వివరాలు 2లో

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసే వారిపై కేసులు నమోదు చేయాల్సిందే

**- బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్ డిమాండ్**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;**
ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న ఆస్తులైన రోడ్లు, సీసీ డ్రైనేజీలను ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై సంబంధిత అధికారుల ద్వారా కేసులు నమోదు చేయించాలని బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్ నేషనల్ హైవే అధికారులకు సూచించారు. ఆదివారం సాయంత్రం ఆలూరు రోడ్డులోని ఎన్‌హెచ్ 167 రోడ్డు నిర్మాణంలో మధ్యభాగంలో నిర్మించిన కల్వర్టును పాత ఫ్లై ఓవర్ వద్ద కొంతమంది ధ్వంసం చేసి వారికి అనుకూలంగా నిర్మించుకునే ప్రయత్నం చేసిన సంఘటన సోషల్ మీడియాలో రావడంతో సోమవారం ఉదయం సంబంధిత కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుడా ఎవరు కూడా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే ప్రయత్నం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనుమతులు లేకుండా కల్వర్టుపై రక్షణ గోడను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉపేంద్ర, మధుసూదన్‌శర్మ, నాగార్జున, మాబాషా, మహాదేవ్, కిరణ్, రవిశంకర్, నాగరాజు, చంద్ర, కౌన్సిల్ సురేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా...
# యువకుడు మృతి

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**మంత్రాలయం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిదిలోని చెట్నహళ్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు చెట్నహళ్లి గ్రామానికి చెందిన మేకల రాఘవేంద్ర(22) అనే యువకుడు తుంగభద్ర నది నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపు తప్పి కింద పడింది. అయితే ట్రాక్టర్ ఇంజిన్ రాఘవేంద్రపై పడడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిచెందిన యువకుడికి భార్య పద్మావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# తూతూ మంత్రంగా విద్యాంజలి శిక్షణ..

– అలా వచ్చారు..ఇలా వెళ్లారు..– విద్యాంజలి 2.0లో ఏమి తెలుసుకున్నారో..



**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం అమలు చేస్తున్న విద్యాంజలి అనే కార్యక్రమంలో కోసిగిలో పక్కదారి మళ్లిందని చెప్పాలి..గతంలో జరిగిన విద్యాంజలి స్థానంలోనే విద్యాంజలి 2.0 అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.. అయితే కోసిగిలో సోమవారం జరిగిన విద్యాంజలి శిక్షణా కార్యక్రమం తూతూ మంత్రంగా జరిగినట్లు తెలుస్తోంది.. విద్యాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఒక్క రోజు శిక్షణా కార్యక్రమానికి హెచ్‌ఎంలు అలా వచ్చారు..ఇలా వెళ్లారు అనే రీతిలో జరిగినట్లు స్పష్టమవుతోంది.. ప్రతి పాఠశాల విద్యాంజలి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని పాఠశాల అవసరాలను నమోదు చేసేందుకు అవసరమైన విషయాలు గురించి అవగాహన కల్పించకపోవడం విశేషం.. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాల వారు రిటైర్డ్ ఉపాధ్యాయులు, దాతలు భాగస్వాములు కావాల్సి ఉండగా ఈ కార్యక్రమానికి ఒక్కరిని కూడా ఆహ్వానించక పోవడం విశేషం, ముఖ్యంగా మీడియాకు కూడా ఈ శిక్షణ కార్యక్రమం గురించి తెలుపేందుకు విద్యాధికారులు అలసత్వం ప్రదర్శించారు.. కాగా విద్యాశాఖ నేతృత్వంలో జరుగుతున్న ఈ విద్యాంజలి 2.0 కోసిగి మండలంలో అబాసుపాలవుతున్నట్లు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..ముఖ్యంగా సమాజాన్ని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్న విషయాన్నే విద్యాధికారులు మరిచిపోయారేమోనని తెలుస్తోంది.. కనీసం సమాజంలో ఒక భాగమైన మీడియాకు సమాచారం ఇవ్వడంలో కూడా సరైన అవగాహన కల్పించలేని విద్యాధికారులు విద్యాంజలిపై అందరికి ఎలా అవగాహన కల్పిస్తారో వారికే తెలియాల్సి ందే..ఇక ఈ శిక్షణకు సంబందించిన రీసోర్సు పర్సన్లు తమకేమి పట్టినట్లు వ్యవహరిస్తూ శిక్షణకు వచ్చామంటే వచ్చామనే రీతిలో వ్యవహరించారు.. ఏది ఏమైన గతంలో కంటే ప్రస్తుతం కోసిగి మండలంలో జరుగుతున్న విద్యా వ్యవస్థ గాడి తప్పినట్లు తెలుస్తోంది.. మరి ఎప్పటికి మారుతారో విద్యాధికారులకే తెలియాలి..విద్యాభివృద్ధికి పాటుపడాల్సి న విద్యాధికారులు మండలంలో ఇద్దరు ఉన్నప్పటికి మండలంలో విద్యాభివృద్ధికి వారు చేస్తున్న సేవ శూన్యమని పలువురు ఆరోపిస్తున్నారు.. మొన్న పాఠశాలలకు ఓహెచ్ అంటే అప్షనల్ హాలిడే అంటే ఐచ్ఛిక సెలవు ఎందుకు ఇచ్చారని ఒక విద్యాధికారిని అడుగగా తనకు తెలియదని చెప్పడం విశేషం..ఓహెచ్ అంటేనే తెలియని ఒక విద్యాధికారి పాఠశాలలపై ఎల పర్యవేక్షిస్తున్నారో తెలుస్తోంది..

## బిసి గురుకులాల నిర్మాణానికి వెయ్యి కోట్లు కేటాయించాలి : కేసన శంకరరావు

**(మొదటి పేజీ తరువాయి ) :** మిగిలిన 89 నియోజకవర్గాలలో క్రొత్తగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఏడాదికి పది బీసీ గురుకులాల చొప్పున నిర్మిస్తూ పోతే పదేళ్లకు గాని పూర్తి గురుకుల విద్యా వ్యవస్థ ఏర్పాటు జరగదన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యాభివృద్ధికి చక్కటి వసతి నైపుణ్యమున్న ఉపాధ్యాయులచే మంచి బోధన నందించేందుకు గురుకులాల ఏర్పాటు ను సాధ్యమైనంత తక్కువ కాలవ్యవధిలో పూర్తి చేయాలని కోరుకుంటున్నామన్నారు. గత అనేక దశాబ్దాలుగా మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించాలని పాలకులకుఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేస్తూవస్తున్నా మన్నారు. ఈనాటికీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత స్వీయ చొరవతో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 గురుకులాలు నిర్మించాలని నిర్ణయించడాన్ని బీసీ సమాజం హర్షిస్తుందన్నారు. గురుకులాల విద్యకు నానాటికి డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర రాయలసీమలో నిర్మించే గురుకులాల నిష్పత్తి అధికారులు పంపుతున్న ప్రతిపాదనల ప్రకారం 4:4:12 చొప్పున కాకుండా, మా బీసీ సంఘ రాష్ట్ర నాయకత్వం ప్రతిపాదిస్తున్న 6:6:12 నిష్పత్తిలో ఏడాదికి 24 గురుకుల విద్యాలయాలు నిర్మించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రతి గురుకుల విద్యాలయానికి 4 నుండి 12 ఎకరములకు తగ్గని విస్తీర్ణంలో రాష్ట్రవ్యాప్తంగా 24 గురుకులాలు రూ:1000 కోట్ల ఖర్చుతో భవనాలను నిర్మించేలా ప్రభుత్వం విధాన నిర్ణయం గైకొనాలని శంకరరావు విజ్ఞప్తి చేశారు.

## దగా పడుతున్న.. మందు బాబులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆదాయం దాదాపు 70 వేల కోట్ల రూపాయలు ప్రైవేట్ రంగంలో రూపాయికి ఐదు రూపాయలు వ్యాపారం ఉంటే కష్టమర్లని దేవుళ్లుగా చూసుకుంటారు మరి మన ప్రభుత్వాలు బానిసల కన్నా హీనంగా చూస్తాయి హక్కుల హననం 135 రూపాయలకు మద్యం కొని 880 అమ్ముతున్న ప్రభుత్వం మీరు ఫామ్ హౌస్ లో 10 మందిని పిలిచి పార్టీ చేసుకుంటే మీ మీద రైడ్ లు చేస్తుంది ఎందుకు 6 కన్నా ఎక్కువ మద్యం బాటిళ్లు ఉంటే వాటి మీద మీరు అప్పటికే కట్టిన 500 పనులు సరిపోదట అదనంగా 12 వేల రూపాయల ఫీజు కట్టి పర్మిట్ తీసుకోవాలి ఎంతమంది అతిథులు వస్తారో ఎన్ని బాటిల్ మద్యం వాడుతారు ప్రభుత్వానికి చెప్పాలి అనుమానం వస్తే చాలు పోలీసులు మీ ఇంటి మీద కూడా రైడ్ చేయొచ్చు కోర్టు నుంచి వారంట్లు కానీ ఫిర్యాదులు కానీ అవసరం లేదు పోలీసులు రైడ్ చేసినప్పుడు మద్యం బాటిళ్ల మీద రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన హోలోగ్రం ఉన్న సరిపోదు ఆరు బాటిల్ కన్నా ఎక్కువ ఉంటే మద్యం కొన్న బిల్లు చూపించాలి బిల్లు లేకపోతే మీరు నాన్ వెలబుల్ నేరం కింద వెంటనే అరెస్టై జైలుకు వెళ్తారు ఇన్నోసెంట్ ఆన్ టిల్ ప్రొవెన్ గిల్టీ అనే సూత్రం మీరు చేసిన దారుణమైన నేరానికి వర్తించదు అంతేకాదు మీరు చేసిన మహా నేరం వీడియోలు తీసి ప్రపంచాన్ని విడుదల చేస్తారు మన పోలీసు మిత్రులు మీ పరువు బజారున పడేస్తారు అసలు మనం ప్రజా స్వామ్యంలో బతుకుతున్నామా లేక కింజామూన్ నార్త్ కొరియా లోనా మనం ఎన్నుకున్న ప్రభుత్వాలకు మన ప్రాథమిక హక్కులని ఇట్లా కాలరాసే అధికారం ఎందుకు ఇచ్చావు నాలుగు పన్ను రూపాయల కోసం కక్కుర్తి పడే ప్రభుత్వానికి మన ప్రైవసీ హరించే హక్కు ఎందుకించాం. మద్యం బిల్లు లేదన్న నెపంతో పోలీసులను మన ఇళ్లల్లోకి వారెంట్ లేకుండా జొరబడనిచ్చే అనాగరిక చట్టాన్ని ఎట్లా చేయనిచ్చామ్ ఏదో మహా నేరం జరిగినట్లు పోలీసులు ఫామ్ హౌస్ లోకి వచ్చి పౌరులను ఈడ్చుకుపోయే అరాచకాన్ని ఎందుకు సహిస్తున్నాం ప్రజల ఒళ్ళు గుల్ల చేసే కెమికల్ ఇత్తనాలతో నాసిరక మద్యం తయారు చేసింది ప్రభుత్వం మళ్లీ దానిమీద 500 పనులు వేసి దోచుకుంటుంది. అదనంగా మనకు ఈ అవమానాలు హక్కుల హననం అవసరమా పోనీ ఈడ్చుకుపోయే పుణ్యాత్ములు ధర్మాత్ములు సత్యహరిచంద్రులా అబ్బే అరెస్టు అయిన వాళ్ళ దగ్గర ఫుల్లుగా లంచాలు పిండి వదిలేస్తారు పరిష్కారం ప్రజల బలహీనతను ఆసరాగా తీసుకొని ప్రభుత్వం చేస్తున్న ఈ 500 మద్యం దోపిడీ ఆగాలి మద్యాన్ని జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలి మధ్య ఉత్పత్తి మీద ప్రభుత్వ నియంత్రణలు తీసేయాలి రెక్టి ఫైడ్ స్పిరిట్ అంటే ఈ ఎన్ ఏ తయారు చేసే కంపెనీల మీద రాజకీయనాయకుల గుత్తాధిపత్యం పోవాలి మద్యం తయారీ కంపెనీలకు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలి నాణ్యత ధర ఆధారిత పోటీకి అనుకూలమైన వాతావరణం కల్పించాలి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మూసేయాలి మన స్వేచ్ఛ స్వతంత్రాలను హరిస్తున్న ఎక్సైజ్ చట్టాలను సమూలంగా రద్దు చేయాలి

## ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన శివదీక్షా స్వాములు



**ఆలూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** 41 రోజులుగా శివమాల ధరించి ప్రత్యేక పూజలతో నియమ నిష్టలను పాటించి మండలదీక్ష ముగియడంతో సోమవారం స్తానిక కోటవీధిలో వెలసిన శ్రీభీమ లింగేశ్వరస్వామి దేవాలయం లో తెల్లవారు జామున స్వామివారికి పంచామృతా భిషేకం, భిల్వార్చన, శివ అష్టోత్తర నామావాళీ, మహ మంగళవారతి విశేష పూజలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకొని శ్రీశైల శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి దర్శనానికై ఓం నమశ్శీ వాయ అను పంచాక్షరీ నామ జపిస్తు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు యుగంధర్‌స్వామి, మల్లికార్జునస్వామి, శివ గురుస్వాములు గుండయ్యస్వామి, పరమేష్‌స్వామి, ప్రవీణ్‌స్వామి పాల్గొన్నారు.

## 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఈ నెల 12 న జరిగే సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు,కర్షకులు,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలో సిఐటియు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, పట్టణ సిఐటియు కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షతన మోటారు బైక్ ర్యాలీ నిర వ్వహించారు. వారు మాటాల్డఉతు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఉద్యోగ కార్మికులను బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని వారు విమర్శించారు. 12న జరిగే సమ్మెను అందరు జయప్రదం చేయాలని కోరారు. నాయకులు పి.పక్కీర్‌సాహెబ్,కర్ణ, నాగన్న, కొంగర వెంకటేశ్వర్లు, శ్రీను, బెస్తరాజు పాల్గొన్నారు.

## వేదవతి రిజర్వాయర్ కు రూ.500 కోట్లు కేటాయించాలి




**ఆలూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గానికి నీటి ప్రాజెక్టులు లేక వలసలు పోతున్నారని బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించి న్యాయం చేయాలని లేని పక్షంలో దశల వారిగా ఉద్యమాలు చేపడుతామని సిపిఐ నేతలు హెచ్చరించారు. సోమవారం స్తానిక రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి మాట్లాడుతు ఈ నెల 11,12, తేదీలలో జరగనున్న బడ్జెట్ సమావేశాలలో కర్నూలు జిల్లాలో అత్యంత వెనుబడిన ఆలూరు నియోజకవర్గానికి తగిన న్యాయం చేయాలని ప్రధానంగా వేదవతి నది రిజర్వాయర్ నిర్మాణానికి కనీసం బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు భూపేష్, రామాంజనేయులు, రంగన్న, చాపల గోపాల్, ఉల్లిగప్ప, వన్నూరు సాబ్, కృష్ణ పాల్గొన్నారు

## హాజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్, మెడికల్ స్క్రీనింగ్




**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమావారం హాజ్-2026 యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాజ్ కమిటీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజ్ సొసైటి జిల్లా అధ్యక్షులు మరియు నేషనల్ విద్యా సంస్థల చైర్మన్ డాఆక్టర్.ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ హాజరై యాత్రికులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు హాజ్ యాత్ర అనేది జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని యాత్రికులందరూ సౌదీ అరేబియాలో అత్యంత క్రమశిక్షణతోమరియు ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ ఆరోగ్య నిభంధనల ప్రకారం వ్యాక్సినేషన్ తీసుకోవడం తప్పని సరి అని, ఇదియాత్రకుల రక్షణ కోసమేనని, ఆ దిశగా హాజ్ కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినంధించారు. ఏపి స్టేట్ హాజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ ఆలీఖాన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, జిల్లా వైద్యాధికారి డా.ఆర్.వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా.సుదర్శన్‌బాబు, ప్రసన్నలక్ష్మి, నేషనల్ కాలేజీల సెక్రటరీ రఫి అహ్మద్, మౌలానాఆ అబ్దుల్ హాదీ మౌలానా, మహబూబ్‌బాష, హపీజ్‌షరీప్, షబ్బీర్, రఫీ, హాజ్ కమిటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతి అనేది కేవలం గౌరవం మాత్రమే కాదని అదనపు బాధ్యత

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పదోన్నతి అనేది కేవలం గౌరవం మాత్రమే కాదని అది అదనపు బాధ్యతలను కూడ వెంట తెస్తుందని పటలపు కార్యనిర్వాహణాధికారి శశికుమార్ అన్నారు. సోమవారం 28ఏ బిఎన్ ఎన్‌సీసీ కార్యాలయంలో పదోన్నతి పొందిన ఎన్‌సీసీ అధికారులకు ర్యాంక్ ఫిపింగ్ వేడుక అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శశికుమార్ పదోన్నతి పొందిన వారి భూజాలపై నూతన నూతన ర్యాంకు స్టార్‌లను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ నిరంతరం అంకితభావంతో పనిచేసే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని భవిష్యత్తులో కూడ ఇదే ఉత్సాహంతో సేవచేయాలని వారు అకాంక్షించారు. పదోన్నతి పొందిన అధికారులు మాట్లాడుతూ ఈగుర్తింపు తమపై మరింత బాధ్యత పెంచిందని ఉన్నతాధికారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విధి నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధిస్తానని తెలిపారు. ఈకార్య క్రమంలో 28వ పటాలపు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## గ్రూపు-2 ఫలితాల్లో విజేత సుధీర్ కుమార్‌కు సన్మానం



**తుగ్గలి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామానికి చెంఇన కొండారెడ్డి లక్ష్మిదేవి దంపతుల కుమారుడు గ్రూప్-2 పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనపరిచి విజేతగా నిలిచిన సుధీర్‌కుమార్ ను స్తానిక వైసిపి నాయకుడు వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, మేధావుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ ఎంపిటిసీ రామాంజనేయులు విజేతకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినంధనలు తెలిపారు. ఈ సంధర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతు సుదీర్ కుమార్ నిరుపేద కుటుంబంలో జన్మించి కృషి పట్టుదలతో పోటీ పరీక్షలలో విజయం సాధించి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. ప్రస్తుతం సుధీర్‌కుమార్ చిప్పగిరి మండలంలో పంచాయితీ సెక్రటరీగా పని చేస్తు గ్రూపు-2 పరీక్షలో ఉద్యోగం ఆధించాడని ఆయన తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు దేవేంధర్‌రెడ్డి, ఎన్జీవో త్రినిధి సురేష్ పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యంకై అన్ని ఏర్పాట్లు చేశాం - సిఐ యుగంధర్

– బ్రహ్మగుండంలో శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సిఐ,ఎస్సైలు..



**వెల్దుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో శివరా త్రి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలకు పాలొ ్గనే భక్తులకు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ అన్నారు.వెల్దుర్తి సిఐ యుగంధర్ సోమవారం ఎస్సై నరేష్,సిబ్బందితో కలిసి బ్రహ్మగుండం చేరుకున్నారు. క్యూ లైన్, కొనేరు, గర్భగుడి, ఆలయప్రాంగణం, స్నానపుగదులు,పార్కింగ్ స్థలాలను పరిశీలించి ఆలయ ఇఒ ఆంజనేయులు,ఆలయ నిర్వాహకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డికి పలు సూచనలు చేశారు.భకక్తుల సౌకర్యంకై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ నిఘాతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆకతాయిలపై ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటుచేస్తున్నామన్నారు.బ్రహ్మగుండం క్షేత్రంలో శ్రీ కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి,అమ్మవార్లను సిఐ,ఎస్సై దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు పూజలు జరిపించి వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## రాజకీయలబ్ది కోసం వైకాపాపై అసత్యప్రచారాలు - పత్తికొండ మాజీఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

: తిరుపతి లడ్డుపై లేనిపోని అబద్దాలు చెప్తున్న కూటమి నాయకులు.. : ప్రశ్నించిన వైకాపా నాయకులపై దాడులు,కేసులు,అరెస్టులు : కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి నేతలు..



**వెల్దుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

రాజకీయలబ్ది కోసం వైకాపాపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అసత్యప్రచారాలు చేస్తున్నారని పతి ్తకొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని వైకాపా కార్యాలయంలో సోమవారం ఆమె రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల వైకాపా నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి తిరుపతి లడ్డులో ఎలాంటి జంతువుల కొవ్వు,చేపనూనె కలవలేదని సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన దర్యాప్తుపై,ప్రతిష ్టాత్మక సంస్థలు ఎన్‌డిడిబి,ఎన్డీఆర్ఐ ల్యాబులు స్పష్టంగా నిర్ధారించినప్పటికి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం పదేపదే అబద్దాలు చెప్పి వాటినే నిజం చేయాలని నానా తంటాలు పడుతుందన్నారు.వీరి అబద్ ్ధపు మాటలకు హిందూ సోదర, సోదరీమణుల, కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.బేషరతుగా చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇలాంటి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు.తిరుమల ప్రతిష్టతను దిగజార్చేవిధంగా వ్యవహారించ డాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాలను ప్రశ్నించిన వైకాపా నాయకులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం,అరెస్టులు చేయడ ం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.ఆ కలియుగ దైవం వెంకటేశ్వరసా ్వమి అన్ని చూస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల వైకాపా నాయకులు సర్పరాజపురం వెంకటేశ్వరరెడ్డి,దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి,బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,నర్సి ంగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,రత్నాపల్లి రమణారెడ్డి,మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్, విక్రమసింహారెడ్డి,చక్రపాణిరెడ్డి,శ్రీరంగాపురం సు ంకిరెడ్డి, బాలక్రిష్ణ, కమలాకర్, రామయ్య, రామళ్లకోట శ్రీనివాసులు,బిటినాయుడు,క్రిష్ణాపురం యల్లస్వామి, యల్ ్లరాజు, సంజీవరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, సీతారామయ్య, శేఖర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మందలూరు చేరిన పార్వేట ఉత్సవమూర్తులు



**రుద్రవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మందలూరు గ్రామంలో పార్వేట ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీఅహోబిల లక్ష్మీనరసింహాస్వామి పార్వేట పల్లకీ చేరింది. పార్వేట పల్లకి ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామం నుండి మందలూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు అనవాయితీ ప్రకారం మేళతాళాలతో ఉత్సవ పల్లకీ ఎదురేగి స్వామివారిని గ్రామంలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముందస్తుగా ముస్తాబు చేయబడిన పలు తెలుపులపై ఉత్సవమూర్తులు కొలువుతీరారు. పార్వేట పల్లకీ గ్రామంలోకి చేరు కోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జయప్ప పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాంజీ చట్టాన్ని రద్దుచేయాలి



**కొత్తపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఉపాధి కూలీలకు నష్టం చేసే రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటశివుడు యాదవ్ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లి ఉపాధి హామి కార్యాలయంలో సిపిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామి ఏపీవో విమలమ్మకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ తెచ్చిన విబిజి రాంజీ చట్టాని రద్దుచేసి పాత పద్ధతుల్లోనే ఉపాధి పథకాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలన్నారు. ఉపాధి హామిలో పనిచేసే సిబ్బందిపై రాజకీయ వేదింపులు అపాలన్నారు. పెండింగ్‌లోఉన్న పాత బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి భీమలింగం, ఏపీ రైతుసంఘం మండల కార్యదర్శి మోక్షేశ్వరుడు, మహిళా సమైక్య నాగరత్నమ్మ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## 16 నుండి అధ్యాపకులకు క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఈనెల 16 నుంచి 21 వరకు రాయలసీమ యూనివర్శిటి క్లస్టర్ యూనివర్శిటి సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయలసీమ యూనివర్శిటి ఇంచార్జీ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. సోమవారం తన చాంబర్‌లో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు సంబంధించి ప్రత్యేక సంచికను విడుదల చేశారు. వీసీ మాట్లాడుతూ అధ్యాపకులకు ఈశిక్షణ కార్యక్రమాలు ఒక వరంలా మారతయన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఉన్న అధ్యాపకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీలో నిపుణులైన వారు శిక్షణలో బోధిస్తారని పరిమిత సంఖ్యలో రిజిస్ట్రేషన్ ఉంటుందని ముందుగా వచ్చిన వారికి అవకాశం ఉంటుందన్నారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్, రాయలసీమ యూనివరి ్శటి రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, రాయలసీమ యూనివరి ్శటి నుండి కార్యనిర్వాహకులుగా రెక్టార్ నాయక్, డా.సుందరానంద్, ఆచార్య సివి కృష్ణారెడ్డి, డా.వై రాఘునాద్‌రెడ్డిలు క్లస్టర్ యూనివరి ్శటి నుండి డా.నాగరాజ్‌శెట్టి, డా.మహమ్మద్ వాహిజ్, డా.పద్మావతి, జహీర్ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం..!



**కొత్తపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గత నెలలో అక్రమంగా అరెస్టుచేసి రిమాండ్‌కు పంపిన జనాల గూడెం బాధితులకు అండగా ఉంటామని పివిరావు మాలమహానాడు కమిటీ అధ్యక్షులు డా. వెంకటేష్, తాలూక జనరల్ సెక్రెటరీ మధు అన్నారు. వారు సోమవారం మండల పరిదిలోని జనాల గూడెంలో బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అగ్రవర్ణాల కుట్రలో భాగంగా అరెస్టుచేసి రిమాండ్‌కు పంపిన బాధితులకు అండగా ఉంటామని అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తు నా ్యయపోరాటం చేస్తామన్నారు. కమిటీ సభ్యులు రవికుమార్, రాజు, అబ్రహం పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం పేరు మార్చోద్దు - సిపిఐ

**అవుకు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామి పథకం మహాత్మగాంధీజీ పేరును యధావిధిగా కొనసాగించాలని అవుకు పట్టణంలోని సిపిఐ నాయకులు జాతీయ ఉపాధిహామి పథకం అఫీసు నందు ఏపీవోకు వినతి అందించారు. ఈసందర్భంగా అవుకు సిపిఐ నాయకుడు నాగాంజనేయులు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నష్టం కలిగించేటటువంటి కొత్త చట్టం వికసిత్ భారత్ జిరాంజీ బిల్లును ఉపసంహారించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని అలాగే ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలని కూలీలకు కనీసవేతనం రూ.600లు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.2 లక్షల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి అందే రమేష్, ఏ మద్దిలేటి, రామాంజనేయులు, రజాక్ బాష, పెద్దరాజు, రాముడు, చిన్న రాజు, బాలకృష్ణ, చెన్నమ్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఘనంగా పి.ఆర్.టి.యు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన పి ఆర్ టీ యూ, ఫిబ్రవరి 9, 1971 న ఆవిర్భవించింది. నాటి నుంచి నేటి వరకు అనేక జీవో లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడుతూ, ఉపాధ్యాయ మన్నన పొందిన మేటి సంఘంగా వుందని పి ఆర్ టీ యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష అన్నారు, సోమవారం మండల పరిధిలోని కరివేన సమీపంలోని ఎస్ఆర్బిసి కాలనీలో మానవత వృద్ధాశ్రమం వృద్ధులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ భాష మాట్లాడుతూ సంఘ ప్రస్థానంలో పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉపాధ్యాలతో సమానంగా అన్ని సౌకర్యాలు సాధించామని, 010 సాలరీ, ప్యానెల్ గ్రేడ్ పదోన్నతులు, సెలవులు, జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్లకు డీడీఓ అధికారాలు, ఎంఈవో, డిప్యూటీ డీఈవో పదోన్నతులు, ఉమ్మడి సర్వీస్ రూల్స్, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, పిల్లల వయస్సుతో సంబంధం లేకుండా 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్, అప్రెంటిస్ ఉపాధ్యాయులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్, 398 స్పెషల్ పే కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్, అప్రెంటిస్ రద్దు, మెరుగైన పిఆర్సి లు, ఇలా అనేక జీవో లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడుతూ, నేటితో 55 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. సోమవారం పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మానవత నిలయం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పండ్లు, ఫలాలు అందించి సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, ఎస్.వి. రామిరెడ్డి, దామరేకుల రవి , జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి ప్రదీప్ కుమార్, జి హనుమంతు, కొత్తపల్లి మండల అధ్యక్షుడు సయ్యద్ కలిముల్లా, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మొయినుద్దీన్, పాములపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ సాంబ శివుడు, పి హరినాథ్ బాబు, జిల్లా నాయకులు ఖాజా, రఫీక్, శివయ్య మండల కార్యవర్గ సభ్యులు నరేష్, సమద్, అర్షద్. మహబూబ్, కరీం,తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలి..!

**: సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలం. : ఆర్.ఏ.వీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి.**




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు తహసీల్దార్ గా ఇంచార్జిగా ఉన్న స్థానం లో రెగ్యులర్ తహసీల్దార్ నీ నియమించాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం 31 గ్రామాలతో కూడిన అతిపెద్ద మండలం అని ఇక్కడ ఇంచార్జ్ తహసిల్దార్ ను నియమించి ప్రజలను విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ముఖ్యంగా రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరి దిద్దడానికి రెగ్యులర్ ఎంఆర్ఓ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే విద్యార్థులు వివిధ రకాల పనులు సర్టిఫికెట్లకు తాహసిల్దార్ కార్యాలయానికి వస్తే రెగ్యులర్ తాసిల్దార్ లేదు అని చెప్పడం విడ్డూరం అన్నారు. నేరుగా తహసీల్దార్ నీ అడిగితే నందవరం మండలంలో రెగ్యులర్ నీ ఇంచార్జిగా ఇక్కడ కూడా పనులు చూసుకోవాలని చెప్పడం జరుగుతుంది అధికారులకు పని ఒత్తిడి పెరిగితే నష్టపోయేది సామాన్య ప్రజలే అని వారు వాపోయారు, కావున జిల్లా రెవెన్యూ అధికారులు ఇకనైనా స్పందించి అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న తహసిల్దార్లను ఎక్కువ చోట్ల తమ స్వలాభం కోసం నియమించకుండా ప్రజలకు ఉపయోగపడే ఎమ్మార్వోలను నియమించాలని వారు కోరారు. నాయకులు మోహన్ శేషు, రామన్న, నూరు భాష, పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ సమావేశాలలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి..!

**: ఎన్నికల హామీమేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి !! ...ఏఐవైఎఫ్**




**కర్నూలు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వివిధ ప్రభుత్వశాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర వ్యాప్త నిరసనలలో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే భర్తీ చేస్తాము, ప్రతి సంవత్సరము జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాము, నిరుద్యోగ యువతకు శిక్షణ మరియు ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలు గా మారుస్తాము, అలాగే నిరుద్యోగ యువతకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తాము అని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినా ఏ ఒక్క హామీ అమలుకు స్పష్టమైన కార్యాచరణకు పూనుకోకుండా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని అఖిల భారత యువజన సమాఖ్యగా తీవ్రముగా ఖండిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహాయ కార్యదర్శులు బిషన్న, రాజీవ్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డునపడ్డ వార్డు వాలంటరీలు, ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ క్రింద పనిచేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బందిని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ క్రింద పనిచేసిన రేషన్ వెహికిల్ డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాకపోతే రాష్ట్ర వ్యాప్తముగా నిరుద్యోగ సమస్యపై పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని అవసరమైతే సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ అసోసియేషన్ నాయకులు మహబూబ్ బాషా, ఏఐవైఎఫ్ నగరనాయకులు శ్రీకాంత్, చిన్న, చంటి, అఖిల్ కళాకారు, భద్ర కుమార్, రసూలు వీరయ్య రవి, రాజశేఖర్, సురేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చిత్రకళా పోటీలు

**: ప్రదర్శనలో మెరిసిన ఆదోని వాసి..**



**ఆదోని, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :** క్రియేటివ్ హార్ట్స్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6,7,8 తేదీలలో హైదరాబాద్ లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలలో నిర్వహించిన జాతీయస్థాయి చిత్రకళా పోటీలు, ప్రదర్శనలో ఆదోని వాసి ప్రముఖ చిత్రకారుడు యన్.కీర మెరిశాడు. ఈ ప్రదర్శన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జానపద కళావిలువలు అనే కంసెప్ట్ తో జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి చిత్రించిన పలువురు చిత్రకారుల చిత్రాలను ప్రదర్శన జరపడం జరిగింది. అందులో ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర వేసిన చిత్రం ఎన్నికై ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి దాదాపు 350 మంది మహ మహ చిత్రకారులు పాల్గొనగా అందులో 40 చిత్రాలు చిత్రకళాప్రదర్శనకు ఎంపిక చేయడం అందులో నేను వేసిన జల్లికట్టు చిత్రం ఎన్నికకావడం చాలా సంతోషాన్నించిందన్నారు. మూడవ రోజు అనగా 8వ తేదీన ముఖ్య అతిథులు ప్రముఖ సాహితీవేత్త, రచయిత బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్, ఏపి సృజనాత్మక మరియు సాంస్కృతి కమిషన్ ఛైర్మన్ తేజస్వీ పొడపాటి, దక్షిణకాళీ చిత్రం హీరో సుబ్బు చంద్రగిరి, కవి సుబ్బు ఆర్ వి, ప్రముఖ చిత్రకారులు చిత్రకళాబ్రహ్మ శేషబ్రహ్మం, చిత్రకళాతపస్వి శివప్రసాద్ దాకోజి గార్ల చేతుల మీదుగా నాకు "గోల్డన్ స్ట్రోక్ అవార్డు"తో సన్మానించారన్నారు. ఈ చిత్రకళా పోటీలు, ప్రదర్శన నిర్వహించిన క్రియేటివ్ హార్ట్స్ అకాడమి వ్యవస్థాపకులు ప్రముఖ చిత్రకారులు చిత్రకళా సార్వభౌమ బిరుదుతో సత్కరించబడిన అంజి అకొండి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెగుళ్ల నియంత్రణకు కళ్లెం వేసేందుకే టకాయ్




**కర్నూలు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :** పంటల్లో సవాళ్లను పరిష్కరించే పంటరక్షణ మార్గాలను అందించడం కోసం టకాయ్ ని విడుదల చేయడం జరిగిందని గోద్రెజ్ ఆగ్రోవేట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్ కే రాజవేలు వరి పంటలో వేగవంతంగా వ్యాపిస్తున్న తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం, మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకోవాలంటే టకాయ్ తో వినియోగించి కళ్లెం వేయవచ్చని గోద్రెజ్ ఆగ్రోవేట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్ కే రాజవేలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన పంట కోసం సైక్లోప్రిన్ సాంకేతికతతో ఇది పనిచేస్తుందన్నారు. వరి పంటలో ప్రధాన చేగుల్లో పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణం అడ్డుకోవడంతోపాటు సుదీర్ఘకాలం తెగుళ్లను అదుపులో ఉంచేందుకు ఉపకరిస్తుందని అన్నారు. ఈ విధానం తెగుళ్ల ఉధృతిని తగ్గించి, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంలోనూ స్థిరమైన నాణ్యమైన దిగుబడు లను సాధించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఇప్పటికే మొక్క జొన్న, మిరప, క్యాబేజీ, సోయా బీన్, శనగ, చెరకు పంటల్లో వినియోగించేందుకు అనుమతులు రానున్న నేపథ్యంలో మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు ఉత్సాదకతను పెంచడానికి, రైతు కుటుంబాలకు అండగా నిలబడ టానికి టకాయ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తాము విశ్వసిస్తు న్నామని పేర్కొన్నారు. టకాయ్, గత ఏడాది విడుదల చేసిన మొక్కజొన్న కలుపు నాసిని ఆషితాక ద్వారా గోద్రెజ్ ఆగ్రోవేట్ తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని చెప్పారు. భారతీయ వరి రైతు విజయం అన్నది సమర్థవంతమైన తెగుళ్ల నివారణ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పటిష్టమైన నెట్వర్క్ ద్వారా కీలకమైన పంటల విషయంలో పోర్టు పోలియోను బలోపేతం చేస్తున్నామని ఎన్.కె. రాజ వేలు చెప్పారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి..

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**
**- సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను అందించిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి**

**హొళగుంద, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, పేద కుటుంబాలు వైద్యం కోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. సోమవారం సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, సింగిల్ విండో ఛైర్మన్ విష్ణురెడ్డి, వైకుంఠం యూత్ గిరి, బూత్ కన్వీనర్లు తాహెర్, వలిబాషా, శాలి అమాన్, ఐటీడీపీ హనుమంతు, మండల మైనార్టీ కార్యదర్శి ఇలియాస్ చేతులమీదుగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో లబ్ధిదారులైన సయ్యద్‌హబీబ్‌కు రూ.59,879, బి.ప్యారిమాబీకి రూ.20,541, హరిజన పవనికి రూ.40,795, గోపాల్‌కు రూ.43727, విమలకు రూ.16 వేలు పాటో మండల పరిధిలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమంతో దూసుకెళ్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామ గ్రామాన అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఆదపలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు, లబ్ధి చేకూరేలా పటిష్ట చర్యలు తీసుకున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, సహకరించిన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, మండల కూటమి నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గంలోని ఆరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన నేతను కోల్పోయాం

**: ఫక్రుద్దీన్ మృతి పై మీనాక్షి నాయుడు, ఉమాపతి ఆవేదన**



**ఆదోని క్రైమ్, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్ సోమవారం స్వర్గస్తులయ్యారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉంటూ, ప్రజా సేవలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ఫక్రుద్దీన్ మరణవార్త ఆదోని పట్టణంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం ఆయన పార్థివ దేహాన్ని సోమవారం సాయంత్రం 5:00 గంటలకు ఆదోని పట్టణానికి తీసుకురావడం జరుగుతుంది. అనంతరం మంగళవారం మధ్యాహ్నం 1:00 గంటలకు వారి నివాసం నుండి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు సంతాపం ఫక్రుద్దీన్ మరణం పట్ల మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని వారు ఆవేదన చెందారు. వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖ సమయంలో భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బిజెపి కిసాన్ మోర్చా నూతన మండల అధ్యక్షులుగా తెలుగు నరసింహులు ఎన్నిక

**: ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఆదేశాల మేరకు..**



**ఆదోని, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఆదోని బిజెపి మండల అధ్యక్షులు ఉషారాజ బిజెపి కార్యాలయంలో మీడియాతోమాట్లాడుతూ ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నూతన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మండల అధ్యక్షులుగా తెలుగు నరసింహులు ని ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను మరియు ప్రధానమంత్రి కిసాన్ సన్ నిధి పంట బీమా సేంద్రియ వ్యవసాయ ప్రస్థానం వంటి కార్యక్రమాలు గురించి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అలాగే రైతుల సమస్యల పరిష్కారానికి మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వారు కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రైతుల హక్కుల కోసం వారూ సంక్షేమం కోసం అంకితభావంతో పని చేయాలని గ్రామస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం బలోపేతం చేయాలని తెలియజేశారు మండలంలో రైతుల సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి మండలంలో రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు నవీన్ సింగ్ బిజెపి మండల ఉపాధ్యక్షులు నాగప్ప బిజెపి మండల కార్యదర్శి జికె ఆంజనేయులు రవికుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ బిజెపి సీనియర్ నాయకుడు రాజబాబు పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడిన ముద్దాయి అరెస్టు



**పగిడ్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పగిడ్యాల జగనన్న కాలనీలో ఎల్ఐసి ఏజెంటు మేకల శ్రీనివాసులు ఇంట్లో చోరీకి పాల్పడిన ముద్దాయి చుక్కబొట్ల ప్రవీణ్‌ను అరెస్టు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర సోమవారం తెలిపారు. ఎల్ఐసి ఏజెంటు మేకల శ్రీనివాసులు ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుశేనాపురంకు చెందిన చుక్కబొట్ల ప్రవీణ్ ప్రస్తుతం పాలమర్రిలో నివాసం వుంటున్నారు. సోమవారం ఉదయం 11గంటలకు పగిడ్యాల వద్ద అరెస్టుచేసి అతని వద్దనుండి సుమారు 400గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామనీ ఎస్ఐ తెలిపారు. రిమాండ్ నిమిత్తం నందికొట్కూరు జెఎఫ్‌సిఎం ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

## షేర్‌ఖాన్ గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** షేర్‌ఖాన్ గుడిసెవాసులకు అక్కడే ఇంటి పట్టాలు ఇవ్వాలని షేర్‌ఖాన్ గుడిసెవాసుల సంఘం నాయకులు జులేకాబీ, మహబాషా, శివ, సీఐటీయూ నాయకులు లక్ష్మన్న, గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ శేషఫణిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాల నుంచి షేర్‌ఖాన కొట్టాలలో మూడు తరాలుగా పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. ఇన్నాళ్లు ఇక్కడే నివాసముంటున్న నేటికీ తమకు ఎలాంటి యాజమాన్య హక్కులు (పట్టాలు) లేకపోవడంతో ఇక్కడ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస మౌలిక సదుపాయాలకు దూరమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య న్యాయం ప్రకారం ఏ ప్రాంతంలో అయితే పేదలు ఏళ్ల తరబడి నివసిస్తున్నారో, అదే ప్రాంతంలో వారిని క్రమబద్ధీకరించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని వారు తలెఎపారు. ఈ కార్యక్రమంలో షేర్ఖాన్ కొట్టాల ప్రాంత గుడిసె వాసులు శివరాజు, రామంజి, వీరేష్, మల్లయ్య, శాంతమ్మ, ఫాతిమా, మారెక్క, లక్ష్మి, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం

**: బనగానపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్‌కు నూతన కమిటీ ఎన్నిక**



**బనగానపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** బనగానపల్లె ప్రాంతంలో రెడ్ క్రాస్ సేవలు విస్తృత పరుస్తామని మండల తహసీల్దార్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ బత్తుల నారాయణ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో సబ్ బ్రాంచ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో భాగంగా సోమవారం బనగానపల్లె మండల రెడ్ క్రాస్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఛైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నిక చేసి మండల తాసిల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె మండల సబ్ బ్రాంచ్ కమిటీతో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రెసిడెంట్ గా ఎమ్మార్వో బి.నారాయణ రెడ్డి, ఛైర్మన్ .సైపుల్లా, వైస్ ఛైర్మన్ బి.హనుమంతు, సెక్రటరీ అమీర్ బాష, ట్రెజరర్ బి.పరమేశ్వరుడు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఎన్.సత్యనారాయణ, జి.నాగమణి, ఎస్ దాదా ఖాజా పీర్, మేనేజింగ్ కమిటీ మెంబర్లుగా బలరాముడు, నాగప్ప, బి.సాదక్ బాష ని ఎన్నుకోవడం జరిగినది. మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మార్వో బత్తుల నారాయణ రెడ్డిలు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో మండలంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

## నందవరం చౌడేశ్వరి దేవస్థానం హుండీ లెక్కింపు



**బనగానపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం నగదు రూ. 20,90,846 రాగా.హుండీల ద్వారా వచ్చిన బంగారు వస్తువులు 17 గ్రాములు, వెండి వస్తువులు 560 గ్రాములు భక్తులు అమ్మవారికి సమర్పించుకున్నారు.హుండీ లెక్కింపు కార్యక్రమం లో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి . శ్రీనివాస రెడ్డి , దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శ్రీ హరిశ్చంద్ర రెడ్డి ఆలయ ఛైర్మన్ పి. రామసేతు నాగార్జున రెడ్డి మరియు ఆలయ సిబ్బంది, నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్లు జి. రామ లింగేశ్వరుడు మరియు హుస్సేన్ బాబు నంద్యాల బాలాజీ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం

**- 11 మందిపై బైండోవర్ కేసులు నమోదు - వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్**



**ఆదోని టౌన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న 11 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆదోని వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. పట్టణంలో 5 మంది మట్కా బీటర్లు, 11 మంది బెట్టింగ్ నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎప్పటికప్పుడు పోలీసు నిఘా పెంచుతామన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష




**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రామనాథ్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాల్మీకి వెంకటాద్రి (సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వండ్లపల్లి గ్రామం), చాకలి నాగేంద్ర (పెరవలి గ్రామం, సింగనమల మండలం, అనంతపురం జిల్లా)ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వారికి జడ్జి జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో వాల్మీకి వెంకటాద్రికి 20 రోజులు, చాకలి నాగేంద్రకు 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జి ఆదేశాలు ఇచ్చారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాదం ఉందన్నారు. మీతో పాటు మీ ఎదురుగా ఉండే వారిని కూడా ఆపదలోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఎప్పటికప్పుడు చేపడతామన్నారు.

## రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

**- కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు**



**మంత్రాలయం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మంత్రాలయం రోడ్ (తుంగభద్ర) రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందినట్లు రైల్వే పోలీసులు సోమవారం విలేకరులకు తెలిపారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శివరాం తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం మైసూర్ జిల్లా చాముండిబెట్ట గ్రామానికి చెందిన శాంతిరాజు(50) అనే వ్యక్తి ప్లాట్ ఫారం నంబర్ 1పై అనారోగ్యంతో మృతిచెందినట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

**- మంత్రాలయంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం**



మంత్రాలయంలోని రూమ్ నంబర్ 100లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మల్లికార్జున సోమవారం విలేకరులకు తెలిపారు. మృతుడి ముక్కు నుండి రక్తం కారి చనిపోయి ఉండొచ్చని, వయస్సు సుమారు 43 సంవత్సరాలు ఉండొచ్చన్నారు. తెల్లటి గడ్డం, పసుపు రంగు గల ఫుల్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ వేసుకున్నాడన్నారు. సదరు వ్యక్తి కుడి చేతిపై ఆంజనేయస్వామి పచ్చబొట్టు ఉందని, రవికుమార్ అనే పేరు గలదన్నారు. షర్టు వెనకాల బాషా టైలర్స్ గుంతకల్లు 9652294551 నంబర్ ఉందన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే 9121101152 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

## దేవాలయానికి విరాళం అందించిన మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మన్ చెన్నబసప్ప



**కౌతాళం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని శివప్ప నగర్‌లో ఎరుకుల కుల దైవమైన కోరువ అంజమ్మదేవి దేవాలయానికి ఉరుకుంద ఈరన్నస్వామి మాజీట్రస్టు బోర్డు ఛైర్మన్ చెన్న బసప్ప రూ.21 వేలను విరాళంగా అందించారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఆలయానికి విరాళం అందించిన చెన్నబసప్పను ఆలయ కమిటీసభ్యులు అభినందించారు. టీడీపీ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్, సిద్ధు,రాజబాబు, చిరంజీవి, కోడిగుడ్ల రామంజిని, పుగి నాగప్ప, ఆలయ పెద్దలు ఎరుకుల భీమన్న, వై.వీరయ్య, వై.రామచంద్ర, వై.రమేష్, వై.నాగరాజు, వై.రామకృష్ణ పాల్గొన్నారు.

## పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

**- ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్**



**గడివేముల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** మండలంలో 1 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థుకు ఎఫ్ఏ-4 మరియు 10 తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయని ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలకు ప్రశ్న పత్రాన్ని ప్రభుత్వమే ప్రింటెడ్ పేపరిచ్చిందని, పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని హెచ్ఎంలను ఆదేశించారు. ఈ పరీక్షలు 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 12వ తేదీ వరకు, 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 19వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు.

## చర్చి నిర్మాణానికి రూ.20 వేలు విరాళం



**మంత్రాలయం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన వైసీపీ నేత జక్కయ్య సోమవారం చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. ఎమ్మిగనూరు మండలం సోగనూరు గ్రామంలో నూతన సీఎస్ఐ చర్చి నిర్మాణం జరుగుతుండడంతో తనవంతు సాయంగా రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేసినప్పుడే జీవితానికి సార్థకం ఉంటుందన్నారు. అనంతరం జక్కయ్యను పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. జక్కయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు ప్రకాశం, పాలరాజు, దానియేలు, ప్రసాద్, దేవసాయం పాల్గొన్నారు.

# దేవాలయ భూమిపై.. కబ్జాదారుల కన్ను..!

: హిందూ మనోభావాలుతో ఆడుకుంటున్నా కబ్జాదారులు.
: హిందువులు రాకతో అధికారులు విస్తరణ కొరకు హై డ్రామా.
: 200 ఎళ్ళ నాటి దేవాలయానికి అడంకులు



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 09ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని నడిబోడున్న ఉన్న క్రీశ 200 ఎళ్ల నాటి గ్రామా కంఠం భూమి శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయం 32 సెంట్ల స్థలంలో కబ్జాదారుల కన్ను పడింది. దాదాపు రూ 2కోట్ల విలువ చేసే స్థలంలో దుకాణాలు ఎర్పాటు కోసం కసరతులు, దుకాణ యాజమాన్యలతో రెండు నుండి నాలుగు లక్షలు తీస్కొని దుకాణం ఇస్తున్నట్లు అక్కడి ప్రజలు చర్చించు కొంటున్నారు..హిందువులు పెద్ద ఎత్తున్న దేవాలయనికి చేరుకొని దేవాలయ పరిసరాలు చుట్టూ కంచెనీ ఎర్పాటు చేశారు. ఏమి చేయాలో తెలియని కబ్జాదారులు.? మున్సిపల్ అధికారులు అక్కడికి చేరుకొని ఎమ్మిగనూరులో ఈ రోడ్డు మాస్టర్ ప్లాన్లో 60 అడుగుల రోడ్డు ఉంది మీరు రోడ్డు కావాల్సింది వదిలి మీరు కంచె వేసుకోండి అని టీపీవో రాజేష్ తెలిపారు. హిందువులు టౌన్లో మొత్తం రోడ్డు విస్తరణలో ఎంతా పోయినా అందరితోపాటు మేము కూడా స్థలం వదులుతాము కానీ ఇక్కడ దుకాణములు ఎర్పాటు చేస్తే హిందువులు వాటిని అడుకుంటామున్నారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ మా పూర్వికులు నుండి ఇక్కడ పూజలు చేశేవారు గతంలో కూడా ఈ విషయాలుపై అర్జీలు కూడా ఇచ్చినా పట్టిచుకోవడం లేదన్నారు. కబ్జాలు చేసే వారు కూటమి ప్రభుత్వంలో ఉన్నారని అలాగే చేస్తే ఊర్కొనేది లేదని ఎంతటి వార్డియున్న వదలమణి తెలిపారు. ముఖ్యంగా 200 ఎళ్ల నాటి దేవాలయం ప్రభుత్వం చొరవ తీస్కొని దేవాలయం అభివృద్ధికి తొడ్పాడాలని అన్నారు. హిందువులు మనోభావాలుతో ఆడుకుంటున్నారు దీనికి పరిష్కారం అందరూ ఐకమత్యంగా ముందుకు రావాలని అలాగే ఇంటి లోపల కులము ఉండాలని ఇంటి బయట హిందువుగా ఉండి మన ఊరు మన గుడి అనే నినాదముతో ముందుకు రావాలని జిల్లా. డివిజన్. తాలూకా. గ్రామా నాయకులు మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర, బిఎల్ నారాయణ. సత్యనారాయన్న రెడ్డి, దయసాగర్, ఉపేంద్ర రెడ్డి, అడ్వకెట్ ఉరుకుంద, కర్ణం రవి, కారం అంజి, మధుబాబు, సత్య, దేవాలయ కమిటీ సభ్యులు, బజరంగ్ దళ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ క్లినిక్స్ ద్వారా 164 అర్జీలు స్వీకరణ

**– డిఆర్వో రామునాయక్**

**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః**



భూ సమస్యల నాణ్యతతో పరిష్కరించేందుకు రెవిన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా 164 ఆర్జీలుస్వీకరించడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి డి రామునాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ అవరణలో నిర్వహించిన రెవిన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించి ధరకాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. ఈసందర భంగా డిఆర్వో రాము నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ క్లినిక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి భూ సమస్యలను క్షేత్రస్థాంలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. రెవిన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 164 ఆర్జీలుస్వీకరించగా అందులో రెవిన్యూ, గ్రామ, వార్డు సచివాలయాల సేవలకు సంబంధించినవి ఐదు, అండగల్ సవరణకు 29, చుక్కల భూముల క్రమబద్దికరణకు, 22-ఏ భూములకు సంబంధించి 16, అసైన్డ్ భూములు, భూ అ క్రమణలకు సబంధించినవి 35, రెవిన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించిన 28, సర్వే, రీ సర్వేకు సంబంధించినవి 42, దేవాదాయ,వక్ఫ్ భూములకు సంబంధించిన 9 ధరఖాస్తులు వచ్చాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్దతో త్వరగా పరిష్కరిస్తామని డిఆర్వో తెలిపారు.

## తృప్తి క్యాంటీన్‌లో కలెక్టర్ భోజనం.. ఆహార నాణ్యతపై సంతృప్తి



**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతోనిర్వహించిన సమావేశం అనంతరం భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జేసీ కొల్లా బత్తుల కార్తీక్‌లు జిల్లా అధికారులు ప్రజలతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు, సోమవారం కలెక్టరేట్ అవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృప్తి క్యాంటీన్‌లో భోజనం చేసి కలెక్టర్, జేసిలు అక్కడ అందిస్తున్న ఆహారపదార్థాల నాణ్యత, పరిశుభ్రత వంట విధానం ధరలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సామాన్య ప్రజలకు పరిశుభ్రమైన పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో తృప్తి క్యాంటీన్‌లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే ఈతరహా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెప్మా పీడికి కలెక్టర్ అదేశించారు. ఈకార్య క్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పలువురు జిల్లా అధికారులు మధ్యాహ్నభోజనంలో పాల్గొన్నారు.

## తిక్కస్వామి దర్గా ఉరుసులో .. కాయ రాజా కాయ్



**నంద్యాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలో సాయిబాబా నగర్ లో ఉన్న తిక్క స్వామి దర్గా దర్గా ఉరుసు గత నాలుగు రోజులు నుండి రంగాంగ వైభవంగా కొనసాగుతున్నది ఈ ఉరుసునకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు అన్ని రకాల ఆటలు కొనసాగుతాయి అందులో భాగంగా ప్రత్యక్షంగా ఖాయరాజా కాయ్ అనే పాటను విద్యార్థులు మొదలుకొని వృద్ధులు కూడా ఆడుతున్నారు ఈ ఆటకు పోలీసుల అనుమతి ఉందా అనుమతి లేకుండానే కొనసాగిస్తున్నారా ఇంత ప్రత్యక్షంగా అందరూ చూస్తుండగా విద్యార్థుల చేత కాయ్ రాజా కాయ్ పాటలు ఆడించడం చూస్తుంటే వింత వేస్తుంది తిక్కస్వామి ఉరుసులో కాయిరాజా కాయ్.చదువుకునే పిల్లలు ఆటలో డబ్బులు పెడుతున్నారు.అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా రా,అనుమతులు తీసుకున్నారా అధికారులకే తెలియాలి.తిక్క స్వామి ఉరుసు ప్రారంభం నుంచి ఈ ఆట ఉన్నట్టు సమాచారం.చదువుకున్న పిల్లలు ఇంట్లో ఇచ్చిన ప్యాకెట్ మని ఇలా పోగొట్టుకుంటున్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో సీపీఆర్ అవగాహన కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్‌లో సీపీఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా. టి.వి. సునీల్ యాదవ్, సీనియర్ కన్సల్టెంట్ హెడ్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులకు ప్రాక్టికల్ డెమో ద్వారా సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డా. సునీల్ యాదవ్ మాట్లాడుతూ, మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని, సాధారణ ప్రజలకు సీపీఆర్ అవగాహన ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# నల్లమల అంతా.. శివనామ: స్మరణం

: శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో తరలి వెళ్తున్న శివ భక్తులు
: అన్నదాన శిబిరాలు మెడికల్ క్యాంపులతో భక్తులకు ఉత్సాహం
: మెట్ల మార్గంపై పాదయాత్రగా తరలి వెళ్తున్న భక్తాదులు
: పెద్దనాగులుటి వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి







**ఆత్మకూరు, ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు రాష్ట్రంలో నలుమూలన నుంచి శ్రీశైలం పాదయాత్రగా నల్లమల్ల అడవి మార్గంలో తరలి వెళ్లేందుకు వేల సంఖ్యలో భక్తాదులు వెళ్తున్నారు. నల్లమల్ల అంతా శివనామ స్మరణంతో మారు మ్రోగుతుంది. సోమవారం అడవి మార్గం గుండా పాదయాత్రికులు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నారు కావలసిన మౌలిక సదుపాయాలు, అన్నదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ పాదయాత్రగా వెళ్లే భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆత్మకూరు నుండి వెంకటాపురం మీదుగా నాగులూటి వీరభద్ర ఆలయంలో భక్తాదులు వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పెద్ద నాగులోటి సమీపంలో కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి భక్తాదులు మెట్ల మార్గం గుండా పాదయాత్ర ముందుకు కొనసాగిస్తున్నారు. పెచ్చెరువు,బీమును కొలను, అట్టకేశ్వరం, కైలాస ముఖ ద్వారం ద్వారా శ్రీశైలం చేరుకొని భక్తాదులు తాము ముక్కుకున్న ఇరుముడిని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంతో పాటు నల్లమల అంతా శివనామ స్మరంతో మారుమ్రోగుతుంది.

# రాజకీయాలకు దేవుడిని వాడుకోవడం.. దుర్మార్గపు ఆలోచన

**– మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త;** రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచన అని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పందికొవ్వు, గొడ్డు మాంసం కలిసిందని తప్పుడు ఆరోపణలు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన దర్మార్గపు ఆలోచనలను మానుకోవాలని హెచ్చరించారు. దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన



ఎన్ఆర్‌డీఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పడంతో స్వామి వారి భక్తులు కూటమి నాయకులపై చీదరించుకుంటున్నారన్నారు. ప్రజల దృష్టిలో పూర్తిగా కిందకు పడిపోయిన చంద్రబాబునాయుడు ఏదో రకంగా తన అబద్ధాలను నిజాలని చెప్పడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాడని, ఇందులో భాగంగా ఇంకా ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన చంద్రబాబునాయుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన దర్యాప్తు సంస్థల మీద దాడి చేయడం, ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ నాయకుల మీద దాడులు చేసి ఇళ్లను తగలబెట్టడం దారుణమన్నారు. చంద్రబాబు ఖచ్చితంగా ప్రజలకు, శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వ దోపిడిపై.. ఎమ్మెల్సీ ఇసాక్ ఆగ్రహం



**నంద్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధిః** ఇండస్ట్రియల్ పార్కుపేరుతో గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలో అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తీవ్రంగా ఖండిచారు. ఈసందర్భంగా సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. వక్ఫ్‌భూములు, క్రిస్టియన్ మైనార్టీలకు చెందిన స్థలాలు ఇతర మతాలకు సంబందించిన ఆస్తులు కూడ దోపిడికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అన్యాయ స్వాధీనాలను పూర్తిగా వెనక్కు తీసుకుంటామని ఎమ్మెల్యే ఇసాక్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని మోసం చేస్తు అధికారదుర్వినియోగానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్‌మీల్ అమీర్, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ అజాద్, వైసీపీ నాయకులు గన్నీ కరీం, వైసీపీ కౌన్సిలర్లు అరీఫ్, కలాం, బాసిద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాడెద్దుపై విచక్షణ దాడి..కాలు నరికివేత..!

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు..**



**కోసిగి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** వ్యవసాయానికి సహాయంగా ఉన్న కాడెద్దుపై గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి ఎద్దు కుడి కాలును నరికి వేసిన సంఘటన కోసిగిలోని కడపాలెం ఎస్సీ వీధిలో చోటు చేసుకుంది..కడపాలెం వీధికి చెందిన రైతు సంజిపోగు ప్రభాకర్ పొలంపనుల నిమిత్తం వ్యవసాయం కోసం కాడెద్దులను కొనుగోలు చేసి వాటితో వ్యవసాయ పనులు చేసు కుంటూ జీవనం కొనసాగించేవాడు. అంతేకాక ఈ ఎద్దులు చూపరులకు బలిష్టంగా ఉండడంతో పాటు వ్యవసాయ పనులు సులభంగా చేసేవి.. అయితే తాను తెచ్చుకునిసుకుమారంగా పెంచుకుంటున్న రెండు కాడెద్దులలో ఒక ఎద్దు కుడి కాలును గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో నరికి వేసి గాయ పరిచారు..తన ఇంటి స్థలంలో ప్రతి రోజు ఎద్దులను కట్టివేసి మేత పెడుతూ ఉన న్నట్లు రైతు ప్రభాకర్ తెలిపారు..ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత మూగజీవి అయిన ఎద్దును వెనుక భాగం కుడికాలును నరిక వేయడంతో రక్తస్రావం జరిగి ఎద్దు కూలిబడిపోయినట్లు తనకు జరిగిన అన్యాయంపై దర్యాప్తు చేసి తనకు తగిన న్యాయం చేయాలని రైతు సంజిపోగు ప్రభాకర్‌పోలీసులకు విన్నవించుకున్నాడు.. అనంతరం జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది..

## ఆదోని మున్సిపల్ కమిషనర్‌గా నయీమ్ అహ్మద్

**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**



ఆదోని మున్సిపల్ కమిషనర్‌గా నయూమ్ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మున్సిపల్ అధికారుల బదిలీల్లో భాగంగా, గతంలో గుంతకల్ కమిషనర్‌గా పనిచేసిన నయూమ్ అహ్మద్‌ను ఆదోనికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన కృష్ణను అమరావతిలోని సీఆర్‌డీఏ (దిళిదీతి) విభాగానికి బదిలీ చేశారు. అభివృద్ధికి ప్రాధాన్యత బాధ్యతలు స్వీకరించిన అనంతరం నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా: .. పారిశుధ్యం: పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, స్వచ్ఛ ఆదోనిగా తీర్చిదిద్దడం. .. నీటి సరఫరా: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం. .. పారదర్శకత: మున్సిపల్ పరిపాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించడం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు కొత్త కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణ సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతానని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## మార్చి 14న జాతీయ లోక్ అధాలత్



**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టు నందు మార్చి 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. సోమవారం స్తానిక కోర్టు ఆవరణంలో నందికొట్కూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో మరియు పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు రాజీ అయ్యే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో ఇరుపక్షాలతో చర్చించి రాజీ అయ్యే విధంగా కచ్చిదారులకు అవగామాన కల్పించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,నందికొట్కూరు పరిసర ప్రంతాలలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సిద్వినియోగం కోవాలని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శరభయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలసు అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః**



నగరపాలక సంస్థ పరిపాలనలో దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగతిన పరిష్కరించేందకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అధికారులను అదేశించారు. సోమవారం వెంకటరమణ కాలనీలోని నగర పాలక ఇంజనీరింగ్ ప్రజారోగ్య, అకౌంట్స్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న గుత్తేదారుల బిల్లుల నమోదు ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాల్సిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే గోడ చిత్రాలను సుందరీకరణ పనుల భవన నిర్మాణ వ్యర్థాల సమర్థ నిర్వహణ పాఠశాలల్లో తడి పొడి చెత్త స్వీయ నిర్వహణపై విద్యార్థులకు చైతన్యం కల్పించడం, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి లోన్ మేళాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, డా.నాగప్రసాద్, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొనా న్నరు.

## కంటి అద్దాలు పంపిణి

**చాగలమర్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** స్థానిక పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు సోమవారం కంటి అద్దాలు పంపిణి చేశారు. గతంలో వివిధ పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపం కారణంగా పిల్లలకు కంటిచూపులో సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈమేరకు నేత్రవైద్యసహాయకులు రమేష్ అర్హులైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మందికి, బాలికల ఉన్నత పాఠశాలలో 22 మందికి, కస్తూరిబా గురుకుల పాఠశాలలో 18 మంది విద్యార్థులకు అయా పాఠశాలల హెచ్‌ఎంలు, 4వ ఎంపీటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు జీవయ్య, శివలక్ష్మి, ఎస్‌వో స్వప్న, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, పీడీ శ్రీనాథ్‌రెడ్డి, జట్టి కుమార్, జట్టి సాయి, ఎఎన్‌ఎంలు వెంకటలక్ష్మి, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.